క్లుప్తంగా

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు



రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు

పెనుగొండ: తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడమే పొలంబడి ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ పి.మురళీ కృష్ణ అన్నారు. శుక్రవారం ఆచంట మండలం వల్లూరులో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. డ్రోన్ టెక్నాలజీతో రైతులకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. కోడి గుడ్లు నిమ్మరసం కలిపిన ద్రావణాన్ని డ్రోన్ సహాయం స్ప్రే చేయించారు. మండల వ్యవసాయాధికారి బి.నాగరాజు మాట్లాడుతూ పరిసర విశ్లేషణపై అవగాహన కల్పించారు. సమావేశంలో గుబ్బల పాపారావు, హేమ పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



పుస్తకాలు అందిస్తున్న దాత సుబ్బారావు

పాలకొల్లు సెంట్రల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడంలో దాతల సహకారం ఎంతో అవసరమని దాత గాదె సుబ్బారావు అన్నారు. శుక్రవారం మండలంలోని కాపవరం గ్రామంలో నెంబర్-2 స్కూలు విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్, వీవీ బేబీ సరోజని, ఉపాధ్యాయులు వి.పద్మావతి, పేరెంట్స్ కమిటీ సభ్యులు వాడపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

151 పశువులకు గాలికుంటు వ్యాక్సిన్



గాలికుంటు వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి

యలమంచిలి: వర్షాకాలంలో పశువులను ప్రాణాంతకమైన గాలికుంటు వ్యాధి రాకుండా శుక్రవారం మండల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ వేశారు. కనకాయలంక గ్రామంలో శుక్రవారం ఆయన 45 మంది రైతులకు చెందిన 36 ఆవులకు, 115 గేదెలకు వ్యాక్సిన్ వేశారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం శనివారం మట్లపాలెం గ్రామంలో నిర్వహిస్తామని ఆయన వివరించారు.

ప్రమాదకరంగా వడలి రహదారి



పెనుగొండ వడలి రహదారిలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

పెనుగొండ: పెనుగొండ వడలి రహదారి ప్రమాదకరంగా ఉందని సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే పాదుషా ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పెనుగొండ వడలి రహదారిలో గోతులమయంగా మారిన ప్రాంతాల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వర్షం వస్తే చాలు చెరువుల్లా మారుతున్న గోతులతో వాహనదారులు నానావస్థలు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో ప్రయాణికులు గోతుల్లోపడి గాయాల పాలవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు సత్వరం స్పందించి గోతులు పూడ్చి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం వడలి గ్రామ కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు కారణంగా శనివారం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో మెయిన్‌రోడ్డు, బ్యాంక్ స్ట్రీట్, పెద్ద పోస్టాఫీస్, బంగారు చెరువుగట్టు, కోడిగట్టు, శంభునిపేట, యడ్ల బజారు, వరిధనం రోడ్డు, భార్గవీనగర్, పెనుమదం రోడ్డు, లక్ష్మీనగర్, అడవిపాలెం, వరిదనం, దిగమర్రు ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రైవేటీకరణం

- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్

పాలకొల్లు సెంట్రల్: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్ సీపీ నాయకులు కదం తొక్కారు. చలో మెడికల్ కాలేజీ పేరుతో శుక్రవారం పాలకొల్లు మండలం దగ్గులూరు మెడికల్ కళాశాల ప్రాంతం వద్ద నిరసన తెలిపారు. కూటమి ప్రభుత్వం నిరంకుశత్వ పాలనను విడనాడాలని వైఎస్సార్ సీపీ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటలకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున వైఎస్సార్ సిపి శ్రేణులు చలో మెడికల్ కళాశాల కార్యక్రమానికి హాజరయ్యారు. పాలకొల్లు, ఆచంట, నరసాపురం, ఉండి, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాల నుంచి ముఖ్య నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యువజన విభాగం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భీమవరం రోడ్డు నుంచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో పాదయాత్ర చేస్తూ కళాశాల ఆవరణకు చేరుకున్నారు. కళాశాల ప్రాంగణంలో ఫౌండేషన్ నిర్మాణం జరిగిన ప్రాంతంలో నేలపై బైఠాయించి ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నడపన గోవిందరాజులు నాయుడు, గుంటూరి పెద్దిరాజు, తిరుమాని బాబులు, కుమార దత్తాత్రేయ వర్మ, సుంకర సీతారామ్, గాదిరాజు రామరాజు, పెన్మెత్స ఏసురాజు, ఉచ్చుల స్టాలిన్, కోరాడ శ్రీనివాసరావు, బండి రమేష్, జోగాడ ఉమామహేశ్వరరావు, వడ్లపాటి సురేష్, పాలపర్తి కృపానాథ్, మోర్త గిరీష్, రేలంగి నరసింహరావు, చల్లా సాంబయ్య, జల్లా కొండయ్య, చవ్వాకుల సత్యనారాయణ, కోడె యుగందర్, కడలి శ్రీరాములు, అల్లూరి రవిరాజు, పద్మరాజు, వీరవల్లి ప్రవీణ్, బేతాళ సంతోష్, మామిడిశెట్టి పెద్దిరాజు, వీరా మల్లికార్జునుడు, దేవ రాజేష్, రాజేశ్వరి, నాగలక్ష్మి, శ్రీరాములు, గురుప్రసాద్, మునిబాబు, మామిడిశెట్టి చిట్టిబాబు, శంకరాపు శ్రీను, వేండ్ర గోపి, రాపాక శివప్రసాద్, కెల్ల దుర్గారావు, కెల్ల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

చలో మెడికల్ కాలేజీకి భారీగా శ్రేణులు

పెనుగొండ: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆచంట నియోజకవర్గంలో చలో మెడికల్ కాలేజీ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలతో తరలి వెళ్లారు. పాలకొల్లు దగ్గులూరులో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల వద్ద కళ్లు తెరచి చూడండంటూ కూటమి నాయకులకు హితవు పలికారు. ఈ సందర్భంగా పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు మాట్లాడుతూ పేదలకు ఉన్నత విద్యను దూరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు.



చలో మెడికల్ కళాశాల కార్యక్రమంలో పార్టీ నాయకులతో గుడాల గోపి, మురళీకృష్ణంరాజు



చలో మెడికల్ కళాశాలలో పాల్గొన్న నరసాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ బర్రి వెంకరటరమణ, కర్రా జయసరిత తదితరులు



మెడికల్ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పాలకొల్లు మెడికల్ కాలేజీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ శ్రేణులు

మహిళలకు కుట్టు మెషీన్ల పంపిణీ



కుట్టు మెషీన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాజ్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని వైఎస్‌పాలెం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ అన్నారు. భీమవరం పట్టణానికి చెందిన రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నరసాపురం మండలం యర్రంశెట్టి వారి పాలెం చవ్వాకుల వారి మెరక లో గ్రామ ప్రముఖుడు పిట్టా రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కుట్టు మెషీన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తమ గ్రామంలోని పేద మహిళలకు మూడు నెలల పాటు టైలరింగ్ శిక్షణను ఇప్పించి అనంతరం శిక్షణ పొందిన 50 మంది మహిళలకు కుట్టుమెషీన్లను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు గంటా రాజ్ కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు ఇంజేటి జాన్ కెనడి, ఎస్సీ సెల్ నాయకులు కాకిలేటి ఆనంద్ కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు) అన్నారు. పాస్టర్లు రూబేన్, రాజశేఖర్, సువర్ణ రాజు, మురాల సోమయ్య, ఆకన లక్ష్మణ్, పిట్టా అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం మున్సిపాలిటీలో పేదలపై ప్రతాపం

నరసాపురం: నరసాపురం మున్సిపాలిటీలో అధికారులు పేదలు, మధ్య తరగతిప్రజలపై ప్రతాపాన్ని చూపుతున్నారు. ఇంటి పన్నుల బకాయిలు చెల్లించలేదనే కారణంతో సదరు ఇళ్లకు కుళాయి కనెక్షన్లను తొలిగిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య ఆదేశాలతో శుక్రవారం పట్టణంలోని 9వ వార్డు నుంచి కుళాయి కనెక్షన్స్ తొలగింపు చర్యలు ప్రారంభించారు. ఇంటి పన్నుల బకాయిల వసూళ్లకు ఈ తరహా చర్యలు చేపట్టినట్టు మున్సిపల్ కమిషనర్ చెబుతున్నారు. ప్రజలు బకాయిఉన్న ఇంటిపన్నులు, కుళాయి నీటి పన్నులు వెంటనే చెల్లించాలని, లేదంటే కుళాయి కనెక్షన్లుతొలగిస్తామని హెచ్చరించారు. అయితే మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ చర్యలపై పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో బడా బాబుల ఆస్తి పన్నుల బకాయిలు కోట్లలో ఉన్నాయి. బడాబాబుల నుంచి రావాల్సిన బకాయిలు దాదాపు రూ.2 కోట్లుపైనే ఉన్నట్టు సమాచారం. ప్రైవేట్ విద్యాసంస్థల బకాయిలు రూ.2.50 కోట్లు వరకూ ఉంది. ఇలాంటి వారి జోలికి వెళ్లకుండా ఏళ్ల తరబడి ఉన్న ఈ బకాయిలు రాబట్టుకోవడానికి కనీసం వారికి రెడ్ నోటీసులు జారీ చేసే ధైర్యం కూడా చేయని మున్సిపల్ అధికారులు మధ్య తరగతి ప్రజల నుంచి పన్నులు భయపెట్టి ముక్కుపిండి వసూలు చేయడానికి ప్రయత్నించడంపై విమర్శలు వస్తున్నాయి. మున్సిపల్ మార్కెట్ పన్ను కాంట్రాక్ట్, పట్టణంలో మామూళ్లు తీసుకుని అక్రమ కట్టడాలను చూసీచూడనట్టు వదిలేయడం వంటి చర్యలతో మున్సిపల్ ఆదాయం పెరగకుండా ఓ వైపు చేస్తూ మధ్యతరగతి ప్రజలు కొద్దిపాటి ఆస్తిపన్నుల బకాయిలుంటే ఇలాంటి చర్యలకు ఉపక్రమించడం ఏంటి? అని ప్రశ్నిస్తున్నారు. కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండా పన్నుల వసూళ్లకు నీటి కనెక్షన్స్ తొలగించడంపై కూడా అధికారుల తీరుపై కొందరు కౌన్సిలర్లు ఆగ్రహంగా ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే ఏకపక్ష నిర్ణయాలతో కమిషనర్ వ్యవహరిస్తున్నారని కొంత కాలంగా విమర్శలు వస్తున్నాయి. మరి ఈ కుళాయి కనెక్షన్ల తొలగింపు వ్యవహారం ఎక్కడి వరకూ వెళుతుందనే అంశం చర్చనీయాంశమయ్యింది.



9వవార్డులో ఇంటిపన్ను చెల్లించలేదని కుళాయి కనెక్షన్ తొలగిస్తున్న దృశ్యం

నిత్యావసరాల పంపిణీ



విద్యార్థులకు మందులు, నిత్యావసరాలను అందిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: విద్య వైద్యంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకోవడంలో వాకర్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని క్లబ్ అధ్యక్షులు తటవర్తి సుధాకరరావు అన్నారు. శుక్ర వారం తూర్పుగోదావరి జిల్లా రాజోలుకు చెందిన ఇంటర్ విద్యార్థి ఫిట్స్‌తో బాధపడుతున్న హాసిని, రావులపాలేనికి చెందిన షుగర్ వ్యాధితో బాధపడుతున్న 7వ తరగతి విద్యార్థి హేమంత్, పట్టణానికి చెందిన ఎస్తేరు రాణి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారని వారికి మెడిసిన్‌తో పాటు నిత్యావసరాలను అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మానెం బసవరాజు, షేక్ పీర్ సాహెబ్, పోతుల ఉమాశంకరరావు, సలాది రామచంద్రరావు, జవ్వాజి కళ్యాణ్, జంపన నాగేంద్ర ప్రసా ద్, మాగం శ్రీధర్, ఆదుర్తి రాధాకృష్ణ పాల్గొన్నారు.

వీఆర్ఏల ఆందోళనకు మద్దతు



నరసాపురం: వీఆర్ఏల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

నరసాపురం: వీఆర్ఏలకు పే స్కేలు వీఆర్ఓలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని సీఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, జిల్లా ఉపాధ్యక్షులు తెలగం చెట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు చేపట్టిన ధర్నాకు సీఐటీయూ కార్మిక సంఘం శుక్రవారం దీక్షా శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా త్రిమూర్తులు, సత్యనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో గ్రామ స్థాయిలో ప్రభుత్వానికి పన్నులు వసూలు చేస్తూ విపత్తులో సమయాల్లో ప్రజలకు అనేక సేవలందిస్తున్న వీఆర్ఏలు చాలీచాలని జీతాలతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏ సంఘ నాయకులు రాపాక ప్రసాద్, వి.రామకృష్ణ, పొన్నపల్లి వంశీ, నీలం నాగ సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, బాలాజీ, వరదరాజు, నరేంద్ర, భాను ,ఉష తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకు(వీఆర్ఏ)లకు పేస్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని, సీనియర్ వీఆర్ఏలకు వీఆర్వో, అటెండర్, రికార్డు అసిస్టెంట్, వాచ్‌మెన్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించే దిశగా సహకారం అందించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మట్టపర్తి నరసింహారావు, కోనా లక్ష్మీ నారాయణ, కురెళ్ల శ్రీనివాస్, జిలగం అనూష తదితరులు పాల్గొన్నారు.



యలమంచిలి: తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు

ఘనంగా శ్రీరంగనాథరాజు జన్మదిన వేడుకలు

పెనుగొండ: ఆచంట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వరరావులు కొనియాడారు. మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఆచంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మట్టా ఆనందకుమార్, పెచ్చెట్టి సత్యనారాయణ పిల్లి రుద్ర ప్రసాద్, తప్పెట్ల వెంకట్రావు,చ కుక్కల కిరణ్‌కుమార్, కామన హరిబాబు, మాకా ఠాగూర్, వడ్లపాటి అంబేడ్కర్, నెక్కంటి రామలింగేశ్వరరావు, దొమ్మేటి రాంబాబు, కోటి శశిమధు, కోటగిరిధర్, తరివిట్ల అరుణ్, చదలవాడ ముత్యాలరావు, మట్టా చంటి, షేక్ ఖాశీం, జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, నంబూరి రాజా, కొంబోత్తుల దుర్గా ప్రసాద్, బొంతు శ్రీను, నిమ్మితి వేణుబాబు, గణేషుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: ఆచంటలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మార్టేరులో..

పెనుమంట్ర: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ సభ్యుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు 72వ జన్మదిన వేడుకలను శుక్రవారం మార్టేరు సెంటర్‌లోని వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, ఆచంట నియోజకవర్గం యువజన నాయకుడు కీర్తి కనకయ్య తదితరుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పెనుమంట్ర, పోడూరు జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరీ సుభాషిని, గుంటూరు పెద్దిరాజులు కేక్ కట్ చేశారు. అనంతరం మారుతి సెంటర్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లం బుల్లి రెడ్డి, పెనుమంట్ర, ఆచంట మండల పార్టీ అధ్యక్షులు గూడూరు దేవేంద్రుడు, జక్కం శెట్టి చంటి, ఎస్సీ సెల్ నాయకులు సుంకర సీతారాం, బుర్ర రవి కుమార్, బీసీ సెల్ నాయకులు దొంగ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పెనుమంట్ర: మార్టేరు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రను విజయవంతం చేయాలి

పెనుగొండ: పంచాయతీల పరిధిలో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆచంట ఎంపీడీఓ బి.కృష్ణమోహన్ సూచించారు. శుక్రవారం ఆచంట ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ కార్యదర్శుల ప్రత్యేక సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. స్వచ్ఛత హీ సేవను స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ప్రజలతో ర్యాలీలు నిర్వహించాలని, తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ బులి సూరన్న, గ్రామీణ నీటి సరఫరా ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఎన్నిక



సీతారామపురం నార్త్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు

నరసాపురం రూరల్: భవిష్యత్ వైఎస్సార్ సీపీదేనని పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పార్టీ నియోజకవర్గ మేథావుల ఫోరం అధ్యక్షుడు, సీతారామపురం సొసైటీ మాజీ అధ్యక్షుడు పులపర్తి ప్రతాప్ అన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు నాయకత్వంలో అందరూ ఐకమత్యంగా పనిచేయాలన్నారు. మండలంలోని సీతారామపురం నార్త్ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా దొంగ ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శులుగా మాదాసు వెంకన్న, నక్కా కృపారావు, గుబ్బల శ్రీరాములు, బాలం నాగేశ్వరరావు కార్యదర్శులుగా చినమిల్లి శ్రీనివాస్, కూనపరెడ్డి నాగరాజు, దొంగ సురేష్, చెల్లబోయిన వెంకట రాము కార్యవర్గ సభ్యులుగా ఆకన శ్రీరంగ, మాదాసు శ్రీరాములు, దొంగ శ్రీను, దొంగ గోపి, వాకా మీరయ్య, పులపర్తి రామకృష్ణ, నల్లి రాజేంద్రప్రసాద్, చాట్ల దుర్గారావు, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు యూత్ గ్రామ అధ్యక్షుడు నక్కా శరత్‌బాబు, రైతు విభాగం గ్రామ అధ్యక్షుడు పులపర్తి జితేంద్ర పురుషోత్తం, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు ఇరుసుమండ శ్యాంసన్, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు దొంగ శ్రీనివాస్, మహిళా గ్రామ అధ్యక్షురాలు తెన్నేటి జ్యోతి, మేథావులఫోరం అధ్యక్షుడు గోగులమండ మోహనరావు తదితరులు ఎన్నికయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉంగరాల రమేష్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పీడీ రాజు, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, దొంగ మోహన రావు, మైలాబత్తుల శ్రీను, దొంగ మురళి, దొండపాటి వెంకట్, గాది సుధారాణి, అద్దాల నర్సింహారవు, కంకటాల పెద్దిరాజు, కడలి ఆబద్దం, యర్రంశెట్టి తేజ, నల్లి జయవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సర్పంచ్ మృతి

పాలకొల్లు సెంట్రల్: మండలంలోని ఆగర్రు గ్రామ సర్పంచ్ సాకా గంగారత్నం (60) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఆమె ఇంటి వద్ద ఉండగా గుండెపోటు రావడంతో మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబికులు తెలిపారు.

నేత్రదానం

నరసాపురం రూరల్: మండలంలోని తూర్పుతాళ్లు గ్రామానికి చెందిన చుండూరి సీతారత్నం వృద్ధాప్యం కారణంగా శుక్రవారం మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను నిడదవోలు రాజేశ్వరి లయన్స్ కంటి ఆసుపత్రివారికి దానం చేశారు. సీతారత్నం కుటుంబ సభ్యులను వాసవి క్లబ్ నిర్వాహకులు, గ్రామ ప్రముఖులు ప్రశంసించారు.

22 నుంచి శరన్నవరాత్రి వేడుకలు

పెనుగొండ: శ్రీనగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 2 వరకూ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లురావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నవరాత్రుల్లో మహిషాసురమర్దనీ, వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించనున్నట్లు వివరించారు. 22న శ్రీబాల, 23న రాజరాజేశ్వరి, 25ల లలితా దేవి, 25న బాలా త్రిపుర సుందరి, 26న లక్ష్మీదేవి, 27న అన్నపూర్ణాదేవి, 28న గాయత్రీ దేవి, 29న సరస్వతీ దేవి, 30న దుర్గాదేవి, 1న మహిషాసుమర్దనీ రూపాల్లో అలంకరిస్తారన్నారు. 2న నిజరూప దర్శనం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నగరేశ్వర స్వామికి మహాన్యస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సూర్యనమస్కారాలు, మహాలింగార్చన. కుమారి పూజలు నిర్వహించన్నుట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

జాబ్‌మేళాలో 14 మంది ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 14 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహరావు తెలిపారు. ర్విక్స్ లాబోరేటరీస్ నిర్వహించిన ఈ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌కు 60 మంది అభ్యర్థులు హాజరుకాగా వారి నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ పరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కెవి సీతారామరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, ట్రెజరర్ రేపాక ప్రవీణ్‌భాను, డాక్టర్ ఏబీఎస్ మూర్తి, ఎన్ సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో విద్యార్థి ప్రతిభ

పాలకొల్లు సెంట్రల్: వెంకటగిరిలో నిర్వహించిన 50 బాల్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ సౌత్ ఇండియన్ క్రికెట్ చాంపియన్‌షిప్ కప్‌లో పాలకొల్లు పట్టణానికి చెందిన విన్నకోట కుశ్వంత్ ప్రతిభ కనబరిచాడు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆడిన కుశ్వంత్ బెస్ట్ టోర్నమెంట్ ఆటగాడిగా ప్రతిభ కనబరిచినట్లు శుక్రవారం కుశ్వంత్ తండ్రి గోపి తెలిపారు.



కుశ్వంత్